# అనుమానం

యమ్.వి.యస్.శర్మ

ప్రశాంతంగా పారుతున్న ఏటిలోని నీటి అలల మీంచి మెల్లగా వీస్తున్న గాలి అతని శరీరాన్ని చల్లబరుస్తోంది.

అయినా-అతని గుండెల్లో అగ్ని పర్వతాలు బద్దలవుతూనేవున్నాయ్-లావాను వెదజల్లుతూనే వున్నాయ్.

అతని ఆలోచనలు ఎంతకీ అంతం కావడం లేదు-ప్రస్తుత పరిస్థితిలో ఏం చేయాలో తెలీడం లేదు.

మెల్లగా తలెత్తి ఏటివైపు చూశాడు.

నీటి అలలు అతడ్ని హేళన చేస్తున్నట్లు వున్నాయ్.

అతనిలో వుక్రోషం పొంగుకొచ్చింది. చేతి కందిన రాయిని కసిగా ఏట్లోకి విసిరాడు.

అంతవరకు ఎంతో ప్రశాంతంగా పారుతున నీళ్ళు చెల్లా చెదురయ్యాయ్. చూస్తుండగానే మళ్ళీ మామూలుగా ప్రవహించసాగాయ్ నీళ్ళు... కొద్దిగా ఆలజడి కల్గినా మళ్ళీ తొందరగానే సర్దుకున్నాయ్.

కానీ! మనసు...!

అందులో చెలరేగుతున్న మంటల్ని ఎలా అదుపులో పెట్టాలి-? పెళ్ళి కాక ముందు ఎంతో స్వేచ్ఛగా, విచ్చలవిడిగా తిరిగాడు అతను.ఎన్నో కన్నె కౌగిళ్ళలో విశ్రమించాడు-మరెన్నో ప్రౌఢ కాంతల గాఢ పరిష్వంగాలలో సేదతీరాడు

ఒక్క మాటలో చెప్పాలంటే అతని యవ్వనం అన్ని విధాలా పరిపూర్ణమైన సుఖాని పొందింది-అయినా అతనికి తృప్తి కలిగేది కాదు

కారణం-అతనికే తెలీదు

ఇలా జరుగుతుందని ముందుగా వూహించుకొని వుంటే, అతను జాగ్రత్తపడుండేవాడు ఇటువంటి పరిస్థితి నెదుర్కోవలసి వస్తుందని కలలో కూడ అనుకోలేదు.

అతని మనసులో గతకాలపు సంఘటనలు మెదుల్తున్నాయ్.

ఆ రోజు-సినిమాహాలు దగ్గర ఓ అమ్మాయిని చూశాడు-ఆమెతో పరిచయం చేసుకోవాలనిపించింది.

"మి పేరేమిటో తెల్సుకోవచ్చా?" అడిగాడు. ఆమె మొహంలోకిచూస్తూ.

"ఎందుకు?" అందావె.

అతను వెంటనే సమాధానం చెప్పలేక పోయాడు.

ఆమె చెప్పింది. "రమ"

"థాంక్స్...నా పేరు రవీంద్ర. అందరూ రవి అనిపిలుస్తారు"

"ఏం చేస్తున్నారు?"

"సినిమా చూద్దామనుకుంటున్నాను"

"అది కాదండీ నేనడిగేది ఏం వుద్యోగం చేస్తుంటారు అని"

అలాంటి ప్రయత్నంలోనే వున్నాను. ఈ మధ్యే బి.కాం పూర్తిచేశాను మా ఫాదర్ నా ఖర్చులకని నెలనెలా డబ్బు పంపుతుంటారు. ఉద్యోగం వచ్చేవరకు ఖాళీగా వుండడం ఎందుకని, సినిమాలు-షికార్లు...వీటితో ఎంజాయ్ చేస్తున్నాను"

"నేనూ బి.ఎ. పాసయ్యాను ఈ వూళ్ళోనే ఓ ప్రైవేట్ కంపెనీలో స్టెనోగా పనిచేస్తున్నాను"

"అంటే మీ కాళ్ళమీద మీరు నిలబడ్తున్నారన్న మాట!"

"మాలాంటి మధ్య తరగతి వాళ్ళకివి తప్పవు కదా! పైగా ప్రైవేట్ జాబ్‌ల సంగతి మీకు తెలియందేముంది? నాకేమో ఫ్రీగా తిరగడం అంటే ఇష్టం సాయంత్రాలు చల్లగాలికి తిరగాలని వుంటుంది"

ఆలా అయింది ఆమెతో పరిచయం

అతని కలుపుగోలు తనం ఆమెకు నచ్చింది.

ఆనాడు వాళ్ళ పరిచయం ఇద్దరూ కల్సి సినిమా చూడ్డంతో ప్రారంభమయింది అలా ప్రారంభమైన పరిచయం అంతటితో ఆగిపోలేదు. ఆ తర్వాత చాలా సాయంత్రాలు సినిమా హాళ్ళలో గడిపేశారు. కొన్ని సంధ్యా సమయాలు పార్కులో వాళ్ళుండగానే కనుచీకటి వెనుక కనుమరుగై పోయాయ్

కొద్ది రోజుల్లోనే ఏకాంతంలో జంటగా... ఒతగా రూంలో కల్సుకొనేంత దగ్గరై పోయారు

ఒకరంటే ఒకరికి ఇష్టం-చనువు ఏర్పడింది. ఫలితం-ఒకరిని విడిచి ఒకరు వుండలేకపోతున్నారు.

అతను జీవితంలో ఎంతో మంది ఆడవాళ్ళను చూశాడు కానీ, ఏ ఆడదాని గురించీ అంతగా ఆలోచించలేదు. మరి-ఆమె గురించి అంతగా ఆలోచించడం ఎందుకు?

ఆమెతో పరిచయం అయింతర్వాత ఇతర ఆడవాళ్ళ జోలికెళడం మానేశాడు.

ఆమెతో స్నేహం వదిలేసుకుంటే-!

ఆ ఆలోచన రాగానే అతని మనసులో ఏదో తెలీని బాధ ఆవహించింది. ఆమెకు దూరమై, జీవించలేనేమోననే భయం వేసింది.

మొదటిసారిగా-ప్రేమలోపడ్డట్టు గ్రహించాడు. ఆమె లేని జీవితం వృధా-

**ఆమె ఏం చేస్తోందో తన యింటికి ఎవరు వస్తున్నారో ఎవరితో మాట్లాడుతోందో.... ఒక్కోసారి ఆమె తనని విడిచి, ఎవడితోనో లేచి పోతుందేమోననే సందేహం, అతనిముందు వికృతంగా నర్తించేది, బయపడేవాడు....**




ఆమెలేని బ్రతుకు వ్యర్థ-

ఆమెను పెళ్ళిచేసుకుంటే...జీవితాంతం తనతోనే కల్సి వుంటుంది...ప్రపంచంలో ఏ శక్తీ తమని విడదేయలేదు.

అతనికి ఆమెలో నచ్చని గుణం వొక్కటే వుంది. ఆమె అతనితోనే కాకుండా ఎంతో మంది యితర మగావాళ్ళతో చనువుగా మాట్లాడేది. అది చూసి సహించలేకపోయేవాడు తను.

ఎన్నోసార్లు ఆ విషయం చెబ్దామనుకునేవాడు. కానీ, అవకాశం దొరికేది కాదు. ఒకవేళ దొరికినా, ఆమెకు చెప్పడానికి ధైర్యం సరిపోయేది కాదు. ధైర్యంచేసి చెబ్దామనుకున్నా, చెప్తే,ఆమెకు నచ్చక తనను వదిలి వెళ్ళిపోతుందేమోననే భయం-బాధ అతన్ని పట్టి పీడించేది.

అందుచేత, ఎన్నోసార్లు ధైర్యంచేసి చెబ్దామనుకున్నా నాలిక చివర వరకు వచ్చిన మాటలు పెదవుల వద్దే ఆగిపోయేవి.

ఓ రోజు-

ఆమెతో కల్సి పార్కుకు బయలుదేరాడు రవీంద్ర

మధ్య దారిలో ఆమె ఒకరిద్దరు మగాళ్ళతో మాట్లాడింది.

అతను భరించలేకపోయాడు - ఎగదన్నుకొస్తున్న కోపాన్ని దిగమింగుకున్నాడు.

తర్వాత యిద్దరూ పార్కుకు చేరుకున్నారు.

"రవీ" మెల్లగా పిల్చిందామె.

అతను పలకలేదు.

"ఏం...అలా వున్నావ్?"

"ఎలా వున్నాను-?"

"అది నీకే తెలియాలి"

ఇంతలో-ఎవరో తెల్సిన వ్యక్తి అటువైపుగా రావడ తో "జస్ట్ మినిట్" అంటూ వెళ్ళింది రమ.

ఆమెను ఆపాలనుకున్నాడు రవీంద్ర. గొంతు పెగల్లేదు.

అతనికి ఎన్నడూ లేనంత కోపం వచ్చింది రమ మీద. ఆమె తనని అవమానించినట్లు ఫీలయ్యాడు

అతనికి తెల్సు-రమ తనని మనస్ఫూర్తిగా

ప్రేమిస్తోందని.

అయినా తను పక్కనుండగానే. ఆమె వేరే మగాడితో కలిమిడిగా మాట్లాడం...అక్కడ తనంటూ వున్నాడనే ధ్యాసకూడా లేనట్లు—తనని పట్టించుకోకుండా కలిసి కబుర్లాడ్డం సహించలేక పోయాడు.

ఆ విషయం ఎలాగైనా ఆమెతో చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

అయిదు నిమిషాల అనంతరం "సారీ" అంటూ రమ వచ్చింది.

ఆమెను చూడగానే అతని కోపం కట్టలు తెంచుకుంది. చివ్వున తలెత్తాడు. క్రోధంతో అతని వదనం రుధిర వర్ణం దాల్చింది.

"ఎవరతను" దాదాపు అరిచినట్లు అన్నాడు.

"నా ఫ్రెండ్...కాలేజీ రోజుల్లో నా క్లాస్ మేట్...ఐ మీన్ బాయ్ ఫ్రెండ్"

"నేను కూడా ఓ బాయ్ ఫ్రెండ్ నేగా-?"

"కాదనెవరన్నారు-?"

ఆమె చెంప 'ఛెళ్ళు' మంది.

ఆమె కోపంగా చూసింది.

"మరి నన్ను ప్రేమిస్తున్నానన్నావ్...నేను లేందే జీవించలేనన్నావ్...నన్ను చూడందే వుండలేనన్నావ్...నాతో మాట్లాడకపోతే పిచ్చెక్కుతుందన్నావ్...?"

"ఆ ప్రేమే నేను నీమీద తిరిగి చెయ్యేత్తకుండా చేసింది.

"మరి వాళ్ళందరితో ఎందుకని అలా తిరుగుతావ్...నాకూ వాళ్ళకి నీ దృష్టిలో తేడా ఏమిటి?"

"నేను ప్రేమించిన...నాకు ప్రియమైన వాడివి నువ్వు"

"ఏం... వాళ్ళుకాదా? వాళ్ళు నీ బాయ్ ఫ్రెండ్సన్నావుగా?"

"బాయ్ ఫ్రెండ్ అంటే ప్రియుడు అనుకోవడం పొరపాటు!"

"మరేమనుకోవాలి?"

"మగవాళ్ళలో ఫ్రెండ్స్ కాబట్టి... మగ స్నేహితులు... నా దృష్టిలో బాయ్ ఫ్రెండ్స్"

"అయితే వాళ్ళతో అంతచనువేమిటి?"

"వుండకూడదు!"

"ఎందుకని?"

"నువ్వు ఆడదానివి కాబట్టి!"

"మరి మగాళ్ళు ఆడవాళ్ళతో మాట్లాడవచ్చా?"

"మాట్లాడవచ్చు"

"ఏం... ఆడది మాత్రం మనిషికాదా... దానికి స్వేచ్ఛగా వుండాలనిపించదా?"

"మన సమాజం-దానికున్న సాంప్రదాయం అటువంటివి"

"మీ అమ్మ ఎప్పుడూ మీ నాన్నతోనూ నీతోనూ తప్ప, యితర మగాళ్ళతో ఎప్పుడూ మాట్లాడలేదా?"

మాట్లాడలేక పోయాడు రవీంద్ర.

ఆమే అంది "ఈ సాంప్రదాయలూ... కట్టుబాట్లూ... నచ్చవు నాది ఏ అంతరాలూ, లేకుండా స్వేచ్ఛగా వుండాలనుకునే మనస్తత్వం"

"కావచ్చు... కానీ నువ్వు యిప్పుడు నా దానివి... నాతో వున్నదానివి"

"అయితే"

"నువ్వు యితర మగాళ్ళతో మాట్లాడకూడదు"

"కేవలం నిన్ను ప్రేమించినంత మాత్రాన నీతో తిరిగినంత మాత్రాన నీ ఆజ్ఞలకు లోబడి వుండాలన్నమాట" కొంచెం సేపాగి, "కాదు రవీ! నేను, నువ్వు చెప్పినట్లుగా వుండే మనస్తత్వం కల్గిన దాన్నయితే, ఆ రోజు నీతో అసలు మాట్లాడేదాన్నే కాను... అయినా పెళ్ళి కాకుండానే అధికారం చలాయించడానికి ప్రయత్నిస్తున్నావ్... నా మీద నీకెవరిచ్చారు ఆ అధికారం...?" అందామె.

"పెళ్ళిచేసుకుంటే నీ మీద నాకధికారం వస్తుందన్నమాట... పెళ్ళయిన తర్వాత నీవిలాగే వుండవని నమ్మకం ఏమిటి?"

"నామీద నమ్మకం వుంటే చేసుకొని చూడు... నీకే తెలుస్తుంది"

కొద్దిరోజుల్లోనే వాళ్ళిద్దరికీ రిజిష్టర్ ఆఫీసులో పెళ్ళి జరిగిపోయింది.

పెళ్ళయింతర్వాత భార్యను వుద్యోగం మాన్పించేశాడు రవీంద్ర.

అంతకుముందు ఎంత పరిచయం వున్నా, కొత్తగా పెళ్ళయిన జంట కనుక కొంతకాలం ముచ్చటగా... అన్యోన్యంగానే దాంపత్య జీవితం గడిపారిద్దరూ. మధ్య మధ్య చిన్న చిన్న కలతలున్నా ఓ ఏడాదిపాటు వాళ్ళ సంసారనావ సక్రమంగానే పయనించింది.

రవీంద్ర కొత్తగా వుద్యోగంలో జాయినయ్యాడు.

రమ ఎంతో ఆనందించింది.

రవీంద్రకి ఆఫీసులో వున్నా ధ్యాసంతా... రమపైనే వుండేది.

ఆమె ఏం చేస్తోందో తన యింటికి ఎవరు వస్తున్నారో... ఎవరితో మాట్లాడుతుంతోందో... ఒక్కోసారి ఆమె తనని విడిచి, ఎవడితోనో లేచి



## బాధ్యత


"ఈ ఉద్యోగం, మీరెంతో బాధ్యతగా చెయ్యాల్సి వుంటుంది" అన్నాడు అధికారి గున్నాధంతో

"మీకా సందేహం అక్కర్లేదండి. ఇదివరకు నే పనిచేసిన చోట్ల జరిగిన గొడవలన్నింటికీ నేనే బాధ్యతవహించాను" చెప్పాడు గున్నాధం.

-ఎస్. డి. గిరి (అనంతపూర్)

## పేరు

-ఎమ్. ఐ. కిషన్





# పుస్తక సమీక్ష

## గ్రహవాణి

జ్యోతిష మాసపత్రిక. సంపాదకుడు : దివాకరుని వేంకట సుబ్బారావు, ప్రచురణ : స్టార్ ఆస్ట్రలాజికల్ రీసెర్చి సెంటర్, 1-1-386/4, చిక్కడపల్లి, హైదరాబాద్-500020. వెల : రెండున్నర రూపాయలు.

పత్రికలలో ఎన్నో రంగాలకు సంబంధించినవి వుంటుంటాయి. అయితే జ్యోతిషశాస్త్రం గురించి తెలియచెప్పే ఏకైక మాసపత్రిక 'గ్రహవాణి' జ్యోతిషశాస్త్రం చిరకాలం నుండి ఆదరణపొందుతోంది. జ్యోతిషశాస్త్రం విశిష్టత, దీనిపై వచ్చే కొన్ని విమర్శలకు కారణాలు మొదలయిన వాటితో పాటు, యీ శాస్త్రానికి సంబంధించిన మరెన్నో విజ్ఞానదాయకమైన విషయాలు వుంటాయి.

—జగన్

## అవయవాల అజ్ఞాతసేవ

రచన : డా॥ బి.జి.వి. నరసింహారావు, రసాయన శాస్త్ర అధ్యాపకులు, ఎ.యం.ఎ.యల్. కళాశాల, అనకాపల్లి, ప్రచురణ : నళినకాంతి పబ్లికేషన్స్, అనకాపల్లి. సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : న్యూ స్టూడెంట్స్ బుక్ సెంటర్, ఏలూరు రోడ్, విజయవాడ-2. పేజీలు 228, వెల రు 15/-

శరీరాన్ని ఆరోగ్యవంతంగాను, దృఢంగాను వుంచుకోడానికి అవయవాల కనీస విజ్ఞానం కలిగి వుండడం ఎంతయినా అవసరమంటారు రచయిత.

"మన ప్రాణానికి మూలం ఏమిటి?" అనేశీర్షికతో ప్రారంభమయి మెదడు, నిద్ర, కేశాలు, కళ్లు, చెవి నాసిక, పెదవి, దంతాలు, నాలుక, గొంతు, చర్మము, చేతులు, వక్షోజాలు, కడుపు, గుండె, రక్తం, మొదలయిన శరీరావయవాలను సవివరంగాను, చిత్రాలలోనే, రచయిత వర్ణించాడు వాటి అజ్ఞాత సేవను తెలిపాడు.

గంటకు మన శరీరంలో ఉత్పన్నమయే వేడిలోని 2 లీటర్ల నీరు మరగించడానికి వాడవచ్చునట అంతేగాక గంటకు గదులు తుడుచుటవలన, బట్టలుతుకుట వలన, వ్రాయుటవలన, నడచుట వలన, సైకిలు త్రొక్కుటవలన యింకో ఎన్నో అలాంటి దైనందిన చర్యల వలన శరీరంలోని శక్తి కేలరీల ద్వారా కోల్పోవడాన్ని రచయిత వివరిస్తారు.

"మన ప్రాణానికి మూలం ఏమిటి?" అను శీర్షికలో, "ఏమో బాబూ మన ప్రాణానికి మూలం ప్రస్తుతం కాఫీ కాదుటండీ" అనే జోక్ కార్టూన్ ద్వారా రచయిత వేస్తాడు. అలాంటి కార్టూన్‌లు ఎన్నో వున్నాయి.

ప్రతి ఇంట్లో వుండదగిన పుస్తకం.

-రోహిణి ❋

---

పోతుందేమోననే సందేహం, అతని ముందు వికృతంగా నర్తించేది.

సాయంత్రం ఆఫీసు అయిపోగానే యింటికి వెళ్ళి... ఆమెను చూసి హాయిగా వూపిరి పీల్చుకొనేవాడు. రమ మాత్రం-తనని విడిచి వుండలేక, తొందరగా యింటికి వస్తున్నాడనుకునేది.

ఇలా వుండగా-వాళ్ళింటికి ఓ రోజున ఓ కొత్త వ్యక్తి రావడం జరిగింది. అతనున్న రెండు రోజులూ ఏ లోటూ రానివ్వకుండా... అభిమానంగా... ఆప్యాయంగా చూసింది. ఆ వచ్చిన వ్యక్తి రమకు వరసకు అన్నయ్య అవుతాడు.

కానీ, రవీంద్రకు, ఆమె అతన్తో చనువుగా మాట్లాడం యిష్టం లేకపోయినా... బాగుండదని ఆమెకు చెప్పలేదు.

ఆ వ్యక్తి వెళ్ళిపోయాక అన్నాడు. "నువ్వు అతన్తో అలా ప్రవర్తించడం బాగాలేదు"

"ఏం... మాట్లాడితే తప్పా?"

"నువ్వు నాతో తప్ప వేరే మగాడితో మాట్లాడ్డం... తిరగడం నాకిష్టం వుండదని తెల్సు కదా!"

"నీ కిష్టంలేదు కనుక నా అలవాటును మార్చుకోవాలా? నిన్ను కట్టుకున్నందుకు నా యిష్టాన్ని మానుకోవాలా? నేనలా వుండడంవల్ల నీ కొచ్చిన నష్టమేమిటి? వరసకు అన్న అయిన వ్యక్తితో మాట్లాడితే చూడలేని వాడివి, రేపు నా కొడుకుతో మాట్లాడితే అంత చీప్‌గా ఆలోచించకుండా వుండగలవా? తప్పు నీదికాదు. నీ విషయం తెల్సి కూడా ప్రేమించిన పాపానికి పెళ్ళి చేసుకోవడం నాదే తప్పు... ఇప్పటికయినా మించిపోయింది లేదు. నా తప్పు సరిదిద్దుకుంటాను." విసవిసా వెళ్ళిపోయిందామె.

అతను నిర్ఘాంతపోయాడు.

గతకాలపు ఆలోచన్ల అంతం కావడంతో, ఓ స్థిర నిర్ణయానికొచ్చిన రవీంద్ర లేచి, యింటి వైపు అడుగులు వేయసాగాడు.

రమ ఎలావుంటేనేం... తనని ప్రేమిస్తోంది. తన అనుమానాలే యిద్దరిమధ్యా ఘర్షణకు దారి తీస్తున్నాయ్.

ఇంకెప్పుడూ ఆమెను అనుమానించి... అవమానించ... కూడదనుకున్నాడు అతను.

ఇంటికి వచ్చిన రవీంద్ర, రమ నిద్రపోవడం చూసి, ఆమెను ఆ అర్థరాత్రివేళ కదిలించడం యిష్టంలేక, పొద్దున్నే మాట్లాడదామని బెడ్‌పైకి చేరాడు.

ఆ రాత్రంతా ఆలోచన్లు అతన్ని నిద్రకు దూరం చేశాయి.

తెల తెల వారుతుండగా నిద్రలోకి జారుకున్నాడు.

సూర్యకిరణాలు కిటికీలోంచి తొంగిచూసి-తట్టి లేపేసరికి లేచి కూర్చుని, చుట్టూ చూశాడు. ఎదురుగా టేబుల్‌పైనున్న అతని దృష్టి నాకర్షించింది.

ఒక్క వుదుటున లేచి దాన్నందుకుని ఆతృతగా చదివాడు.

రవీంద్ర! కట్టుకున్న భార్యమీద నమ్మకం లేని నీతో కల్సి వుండడం నా వల్ల కాదు... అందుకే నే వెళ్ళిపోతున్నాను. నా గురించి వెదికే ప్రయత్నం చేయవద్దు —రమ.

ఉత్తరం చదివిన రవీంద్ర కళ్ళల్లోంచి కన్నీళ్ళు బొట్లుబొట్లుగా వెచ్చగా చెంపలపై పడుతుండగా నీళ్ళు నిండిన అతని కళ్ళముందు, ఆమెతో గడిపిన జీవితం మసక మసగ్గా మెదిలింది. ❋